# "ఈ మగాళ్ళింతేనా"

గడియారం టంగుటంగున ఆరుగంటులు కొట్టడంతో ఉలిక్కిపడి నిద్రలేచాను. ఏడోగంటకల్లా మావారు డ్యూటీకి వెళ్ళిపోవాలి ఈ ఒక్క గంటలోనూ, కాఫీ, టిఫిన్ వంట అయిపోవాలి. శ్రీవారింకా కప్పుకున్న దుప్పటి తొలగించలేదు. ఒకవేళ లేచినా తనకి చేసే సాయం ఏమీ లేదు. తనని మరింత గాబరా పెట్టడం తప్ప! హు ఏమిటో యీ ఆడపుట్టుక! ఇంటిపనులతో ఒక్క రోజన్నా విశ్రాంతిఉండదు. అందుకే అన్నారేమో ఆడదైపుట్టేకన్నా, అడవిలో మానై పుడితే మంచిదని ఆలోచిస్తు గబగబా బాత్‌రూం వేపు నడిచాను బ్రష్ చేసుకోవడానికి.

మాది మేడమీద పోర్షన్! మా డాబామీదనుండిచూస్తే ప్రక్కింటి వాళ్ళ పెరడు స్పష్టంగా కనిపిస్తుంది.

"సుధా! వేన్నీళ్ళు మరిగిపోయాయి. స్నానానికి నీళ్ళు పెట్టమంటావా।" అడుగుతున్నాడతను గట్టిగా.

ఆమె ఏమన్నదో నాకు వినిపించలేదు.

తెల్లవారేసరికి అతడిమాటలు వినడం అలవాటయిపోయింది. ఆ ఇంటిలో వాళ్ళని చూస్తుంటే సృష్టి తిరగబడిందా అనిపిస్తోంది. ఆ ఇంటిలో ఉన్నది వాళ్ళిద్దరే. ముచ్చటయిన సంసారం వాళ్ళది. ఆమె ఎప్పుడూ బయట కాలు పెట్టినట్టు కనబడదు. అతనెప్పుడూ ఏదో ఒక పని సాయంచేస్తునే ఉండటం చూస్తుంటే నాకు మహా ఆశ్చర్యం వేస్తుంది ఒక్కోసారి మావారి మీద కోపంకూడా వస్తుంది. అక్కడే కూజావున్నా మంచినీళ వంపు

కొన్ని తాగలేరు. మంచినీళ్ళుకూడ ఆయనకు నేనే అందివ్వాలి.

ఆలోచిస్తున్న నాకు మా వారి కేకలు వినబడటంతో గబగబా స్నానం ముగించి బాత్ రూంలో నుంచి బయటపడ్డాను.

నేను లేచి అరగంటయ్యింది ఎంతకీ కాఫీ అయినా నా ముఖాన్ని పొయ్యవేం? చిరాగ్గా అడిగారు.

"అబ్బబ్బ ఉండండి అసలే ఆలస్యం అయిందంటే మీరుమరీ హడావుడిపెట్టేస్తున్నారు. యీ వేళ్ళకి టిఫిన్ ఏహోటల్ లోనన్నా చేసెయ్యండి.

"నయం! ఇంకా భోజనం కూడా అక్కడే చెయ్యమన్నావు కాదు. తొందరగా ఉప్మాఅయినా చెయ్యి."

చెయ్యనంటే ఏంజరుగుతుందో తెలుసుగనుక మాట్లాడకుండా గ్యాస్ పొయ్యి వెలిగించి ఉప్మా చేసాను.

మరో అరగంటలో వంటకూడా పూర్తి చేస్తాను.

అప్పటికే టైం ఏడు అయ్యింది

"రజనీ! టైం అయిపోయింది. క్యారేజీకట్టిస్తావా; అవతల బస్సు వెళ్ళిపోతుంది. "మళ్ళీమా వారి హడావుడి హుంకరింపు.

"ఆ కట్టిస్తానండీ! అని క్యారేజీ ఆయన చేతికి అందించాను.

ఆలేచేదేదో కాస్త పెందరాళే లేస్తే;నీకొంపేంమునిగి పోతుంది.' ఈ వేళ,బస్సు దొరుకుతుందో, లేదో "అనుకుంటూవీధిలోకి నడిచారు.

ఆలస్యంగా లేచిన రోజున కాకిలా ఆయన చేత అక్షింతలు తప్పవు. ఎలాగైతేనేం పని ముగించి,వారిని ఆఫీసుకి పంపి తేలిగా ఊపిరి తీసుకున్నాను.

టిఫిన్ ప్లేట్స్,గిన్నెలు తోమ డానికి కుళాయిదగ్గరకు వచ్చాను అప్పుడే ప్రక్కింటాయన బట్టలు జాడిస్తున్నాడు. నన్ను చూసి,బట్టలు వదలి లోపలకి నడి చాడు.అతని అవస్థ చూస్తుంటే నాకు, నవ్వు,జాలిపుట్టుకొచ్చాయి ఆ ఇల్లాలిపట్ల కోపం కూడా పెరి గింది.

మేము ఆఇంట్లోకి వచ్చి వారం రోజులే అయ్యింది.ఇంకా ఎవ్వరూ పరిచయంకాలేదు. ఈ మహానగరం లో పనిమనిషి దొరకడమంటే మాటలుకాదు.అంతా ఎవరిపని వాళ్ళేచేసుకుంటున్నారు చాలా

మంది మొదటినుండి పనిమనిషి
లేనిదే'ఏపని చెయ్యలేనినాకు?
ఈవారం రోజులుగా చాలా
ఇబ్బందిగా వుంది ఎక్కడైనా పని
మనిషిని చూసిపెట్టండి అని క్రింద
పోర్షన్‌వాళ్ళని అడిగాను.వాళ్ళ
కెవరూ తెలియదట,ఇంక మావా
రేప్రయత్నించాలిఅందుకనేఈపని
చేసుకోవడం మెల్లగా నేనే అల
వాటు చేసుకుంటున్నాను కానీ
మానానిగాడు నిద్రలేస్తే,ఏపనీ
చేసుకోనివ్వడు. తెల్లవారిలేస్తే
ఈయన హడావుడి వాడి ఏడుపు
తో సతమతమైపోతూ పనలు
ముగించాలి.ఆడదాన్నైన నాకేఈ
పనులు చేసుకోవడం చేతకావడం
లేదు.మగాడు అన్నిపనులు ఎలా
చేస్తున్నాడో అని ఆశ్చర్యం
వేస్తుంది ప్రక్కింటిఅతణ్ణిచూస్తుంటే

ఆరోజుక్రింద వాటాలో ఉన్న
సరోజమాఇంటికి వచ్చింది .ఒక
గంటసేపు నాతోహస్కు వేసివెళ్ళి
పోయింది. ఆవిడమరీవాగుడు
కాయలాఉంది.ఆవిడ సంభాషణ
లోప్రక్కింటి అతనిగురించి కొంత
తెలిసింది.అతను ఏదోఆఫీసులో
ఉద్యోగం చేస్తున్నాడట!ఆవిడ
పేరుమీద బోలెడు ఆస్తిఉందట
ఆవిడ వాళ్ళతల్లి,తండ్రులకు
ఒక్కతే అవడంవల్ల,అల్లుణ్ణిఇల్ల
రికం తెచ్చుకున్నారట;పాపంపిళ్ళ
పెళ్ళయిన సంవత్సరానికే ఆపిల్లా
వాళ్ళతల్లిదండ్రులు.ట్రైన్ ప్రమా
దంలో చనిపోయారట! అప్పటి
నుండి ఈమెఆరోగ్యం పాడై
పోయిందట!అందుకే అతను
ఆమెకు పనిలోసాయం చేస్తాడట

ఆవిషయం విన్నతర్వాత నాకు
వాళ్ళింటికి వెళ్ళా లనిపించింది
ఆయన ఆఫీసుకి వెళ్ళాక, నాని
గాడినిచంకనవేసుకొని, వాళ్ళింటికి
బయలు దేరాను.

నాకు వాళ్ళింటికి
వెళ్ళాలంటే జంకుగానే
ఉంది. అతను ఇంట్లో
ఉన్నాడేమో!అనుకొని మెల్లగా
తలుపుతొయ్యబోయి, లోపల
నుండి మాటలు వినబడడంతో ఆగి
పోయాను.

ఆమెఏడుస్తున్నట్లుంది

"ఏమండీ!నాకు ఇన్నాళ్ళూ
నిజంఎందుకుచెప్పలేదు? నా
కోసంఎందుకింత తాపత్రయపడ
తారు?నాకళ్ళల్లోకిచూసి నిజం
చెప్పండి. నాకుబ్లడ్‌కాన్సర్ కదూ!
నేనొకఆరునెలలకంటే ఎక్కువ

రోజులు బ్రతకనుకదండీ!" వెక్కుతూ అంది

ఒక్కక్షణం నాగుండెఆగినట్లనిపించిది.

"వద్దుసుధా! అల మాట్లాడకు. నిన్నువిడిచినేనొక్కక్షణం బ్రతకలేను. నువ్వునూరేళ్ళు బ్రతకాలి" అతనికంఠం రుద్ధమైంది.

"ఎందుకండీఈపాడుబ్రతక? మీకు సేవలు చెయ్యవలసింది పోయి, మీచేతసేవలు చేయించుకుంటున్న పాపిష్టిదాన్ని" ఆమె ఏడుస్తోంది.

ఇంకనాకు ఒక్కక్షణంనిలవాలనిపించలేదు. ఆవిడనిఇన్నాళ్ళూ ఒక రాక్షసిగా ఊహించుకున్నందుకు, నన్ను నేనేతిట్టుకున్నాను ఆవిడభర్తకి, ఆమేకాదు, యావత్ భారత్ జాతి చెయ్యెత్తి దణ్ణం పెట్టాలనిపించింది. వాళ్ళది ఎంతటి ప్రేమబంధమో ఊహించుకుంటే మనసు పులకరించింది.

అతణ్ణిచూస్తున్నప్పుడల్లా మగాళ్ళల్లో మాణిక్యం అనిపించేది. పెళ్ళాంచేతసేవలు చేయించుకొని పూలరంగడిలా బయటతిరిగి గోసాలక్ష్ముడిలా ఊరిలోని ఆడాళ్ళ మీదపడే మగాళ్ళనేచూసాను గాని ఇంతశ్రీరామచంద్రుడిని చూడడం నేనిదేమొదటి సా ఆవిడ ఎన్నిపువ్వులపూజ చేసుకుందో ఇంత మంచి భర్త దొరకడానికి ప్రొద్దున్న లేచి నీళ్ళుపట్టడం దగ్గర నుండీ ఆడదానిలాగ అన్నిపనులు అతనే చేసుకుంటుంటే ఇంత మంచిహృదయమున్న ఇతనికి ఈకష్టాలెందుకు పెట్టాడు భగవంతుడు అనిపించేది.

కాలగర్భంలో ఆరునెలలుగడిచిపోయాయి.

ఈఆరునెలలు ఆమెను అపురూపంగా పువ్వులాచూసుకునేవాడు మోహనరావు.

ఆరోజు నేను నిద్రలేచేసరికి "ప్రక్కింటి మోహనరావుగారి భార్య పోయిందట! అని మావారు చెప్పేసరికి ఉలిక్కిపడి ఎప్పుడు? అన్నాను

"ఇప్పుడేఒక గంటక్రిందట!

అంతే నిద్రమత్తు వదలిపెట్టి ఆ ఇంటివైపు బయలుదేరాను. అతణ్ణి ఇప్పుడు ఎలా ఓదార్చాలో! ఆడదానిలాగ అతనెంత ఏడుస్తున్నాడో అని ఊహించుకున్న నేను అతణ్ణిచూడగానే షాక్ తిన్నాను. అతను ఆమెకు స్వయంగా పసుపు

రాసి,బొట్టు పెడుతున్నాడు. అతని ముఖంలో విచారం కనబడడం లేదు.చాలాగంభీరంగా ఉన్నాడు

నేను స్థిమితంగా నిట్టూర్చాను

మోహనరావు భార్య పోయి పన్నెండు రోజులవుతుంది.మోహనరావు ఇంటికి వచ్చిన బంధువులంతా వెళ్ళిపోయారు. అంత ఇంట్లోనూ అతనొక్కడే బిక్కు బిక్కు మంటూతిరుగుతున్నాడు. భార్యపోయిందన్న విచారం అతని ముఖంలో గాని,చేష్టలలో గాని ఏమాత్రం కనబడడం లేదు భార్యపోయిన దగ్గర నుండి, ఇంట్లో ఏపనీచేసినట్లు కనబడ లేదు.అతను హోటల్లో భోజనం చేస్తున్నాడేమో!

నాకు మళ్ళీ డెలివరీ టైం అవడంతో మాకన్నవారు. నన్ను పుట్టింటికి తీసు కువెళ్ళారు.ఈసారి మావారు కోరుకున్నట్లు పాప పుట్టింది.అచ్చంఅది ఆయనపోలికే! ఈరెండునెలలు ఆయనకు నన్ను వదలి ఉండడం ఎంతోబాధ అనిపించింది.పాపకి మూడో నెల రాగానే ఆయన నన్ను తీసుకు వెళ్ళడానికి వచ్చారు.

నేను సంతోషంగా పాప నెత్తుకొని ఆయన వెంటబయలు దేరాను.ఇన్నాళ్ళునన్ను వదలిఉండడం వల్లో,లేకపాప పుట్టిందన్న ఆనందంవల్లో ఆయన నన్ను అపురూపంగా చూచుకుంటున్నారు.

మూడునెలల తర్వాతఆఇంట్లో అడుగుపెట్టిన నాకుఒక వైపుసంతోషం కలిగింది. మరోకవైపు ఈ మూడునెలలూ పాపం ఆయనఏం బాధ పడ్డారో అని విచారం కలిగింది.గదినిండా వ్రేలాడుతున్న పట్టుచూసి ఒళ్ళు జలదరించింది. ఆయన ఆఫీసుకి వెళ్ళిపోయాక శుభ్రం చేసాను.చంటిదానిబట్టలు ఆరవెయ్యడానికి డాబామీదకి వచ్చిన నేను,మోహనరావుఇంటిలో ఆమెను చూసి ఆశ్చర్యపోయాను ఆమె నాస్నేహితురాలుసుదేష్ణ! సుదేష్ణా,నేను ఒకేరూమ్‌లో ఉండేవాళ్ళం.కాలేజీహాస్టలులో ఉండి చదువు కుండేవాళ్ళం

సుదేష్ణ పెరటిలోమోహనరావు బట్టలు ఉతుకుతుంది."ఏమె! మొద్దూఈబట్టలు దగ్గరే గంటలు గంటలు కూర్చుంటే,ఇంట్లోపని నీ తాత చేస్తాడనుకున్నావే! నాకాఫీసుకి టైంఅయిపోతుంది. త్వరగా

వంట చెయ్యి" మోహనరావు కసురుకుంటున్నాడు.

నేను ఆశ్చర్యపోయాను. మోహనరావుకిఈసుదేష్ణ ఏంఅవుతుంది?అక్కో,చెల్లెలో అయివుంటుంది.లేకపోతే అంతఅధికారం ఎలాచెలాయించగలడు? సుదేష్ణ తనకి ఒక అన్నయ్యఉన్నట్టు చెప్పేది.బహుశా అతడేమో!అనుకున్నానుమనసులో.

అతనుబయటకి వెళ్ళపోగానే సుదేష్ణని చూడ్డానికి వాళ్ళింటికి వెళ్ళాను.

నన్నుచూడగానే కౌగలించుకుంది ఆనందంతో!

"సుదేష్ణా;ఎన్నాళ్ళకు చూసానేనిన్ను; నాకు చెప్పకుండానే పెళ్ళిచేసేసుకున్నట్టుందే!" ఆమె మెడలో నల్లపూసలు,పుస్తెలు చూసి అడిగాను చిరు కోపంతో;

"ఆ పెళ్ళిచేసుకున్నాను. కాదు వాళ్ళేచేసేసారు."ఆమె కంఠం బాధతో సన్నగా వణికింది

"ఏమిటలాఅంటున్నావు? నీ పెళ్ళినీయిష్టప్రకారం జరగలేదా!" అశ్చర్యపోతూ అడిగాను.

"వాళ్ళభారం వదిలించుకోవడానికి ఎవరికో,ఒకరికి కట్టబెట్టారు.పాతికేళ్ళపైబడ్డ నాకు ఇష్టా,ఇష్టాలతో,ప్రమేయం ఎలా ఉంటుంది?ఏదోఅస్సిపరుడు, రెండో పెళ్ళయినా పిల్లలులేరు అని మా వాళ్ళు సంబరపడిపోయారు?"

"ఇది చాలఅన్యాయంసుదేష్ణా అసలునువ్వెందుకొప్పుకున్నావు,, బాధగా అడిగాను.

"ఒప్పుకోక ఏంచేసేది?మా వాళ్ళకి ఎక్కువకట్నాలిచ్చినాకు పెళ్ళిచేసే స్తోమత లేదు.అందుకే తలవంచాను.

'ఇంతకీ మీఅత్తవారిదేవూరు? మోహనరావుగారునీకేమవుతారు? వరసగా ప్రశ్నించాను.

"అతనే నన్ను పెళ్ళిచేసుకున్న ఆదర్శమూర్తి!కానీకట్నం లేకుండా నన్ను పెళ్ళిచేసుకున్నారు.ఎందుకోతెలుసా!చెప్పుక్రింద తేలులా పడిఉంటానని' అతని పట్లద్వేషం ఆమెగొంతులో వినిపించింది"

'అదేమిటి?మోహనరావుగారు మళ్ళీ పెళ్ళిచేసుకున్నారా ఆశ్చర్యంగా ఆమాటపైకే అనేసాను.

'ఏమిటేఅంతఆశ్చర్యపోతున్నావు?" సుదేష్ణనన్ను కదిపిఅడిగింది.

సుదేష్ణా! నేనిదినమ్మలేకుండా ఉన్నాను. అతనిభార్యసుధారాణిని ఎంత ప్రేమించేవాడో నాకు తెలుసు ఆమెకుఎంత జబ్బు చేసినా, ఆడదానిలాగ ఇంటిలో పనులన్నీ చేసేవాడు. ఇంతతొందరలో ఆమెను మరచిపోయి, నిన్ను పెళ్ళిచేసుకున్నాడంటే, నేను నమ్మలేకుండా ఉన్నాను.

"నువ్వునమ్మలేవురజనీ! అతని మాటలకి, చేతలకీ ఎంతతేడా వుందో నీకు తెలియదు. సుధారాణినిఇతను ఎందుకంత ప్రేమించేవాడో తెలుసా! ఆమెఆస్తి ఇతనిపేర వ్రాస్తుందని"

"ఛీ: అంతదుర్మార్గంగామాట్లాడకు నాకింకా అతనిమీద గౌరవ భావం తుడుచుకుపోలేదు."

"నేను అంటూ ఆమెఏదో చెప్పబోయింది. ఇంతలో మోహనరావురివ్వునవచ్చి, సుదేష్ణని ఒక్క లెంపకాయ కొట్టిలోపలకి ఈడ్చుకు వెళ్ళాడు.

అనుకోని సంఘటనకు నేను స్థాణువునే అయ్యాను.

"ఏమిటి వాగుతున్నావు అందరిదగ్గర! వాగురించి ఊర్లో వాళ్ళకి చెడ్డగాచెప్పి, అందరిసానుభూతి సంపాదిద్దామనుకుంటున్నావా; నేను" వీధివరండాలోంచి మీమాటలు అలకించాను కాబట్టి సరిపోయింది. ఔనే! నేను సుధారాణి ఆస్తికోసమే, ఆమెకు సేవలు చేసాను. ఇప్పుడేమంటావు? నువ్వు చెప్పినట్లునడుచు కోవడానికి. నువ్వే ఐశ్వర్యవంతురాలివికాదు మరోసారి ఎవరి దగ్గరైనా ఇలా పేలావో, మెడపట్టి బయటకి, గెంటుతా జాగ్రత్త!" అతను గట్టిగా తిడుతున్నాడు నేనుఉన్నానన్న విషయం మరచి పోయి.

మోహనరావులోని రెండో మనిషి ఇంత దుర్మార్గుడని ఊహించని నేనుఖంగుతిన్నాను. ఒక్కసారి భూకపంవచ్చి, అందులోమాఆడజాతే, కూరుకుపోతే బాగుణ్ణనిపించింది. నేనుచూసిన మగాళ్ళే ఇలాంటివాళ్ళ, లేకఈ లోకంలో మగాళ్ళంతా ఇంతేనా అన్న సందేహం నన్నువదలిపోలేదు.

వికలమైనమనసుతో ఇంటివైపుఅడుగులు వేసాను.